ప్రజాశక్తి
శనివారం 16 ఆగస్టు 2025






స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న మంత్రి భరత్, కలెక్టర్, ఎమ్మెల్యేలు,

# జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

**-ఆర్‌డిఎస్, వేదవతి ప్రాజెక్టులకు అనుమతి -ఓర్వకల్లు పారిశ్రామిక వాడలో పరిశ్రమలు**
**-స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రి టిజి.భరత్ -ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**
**-విద్య, డిఆర్‌డిఎ, గృహ నిర్మాణ, ఉపాధి శాఖల శకటాలకు బహుమతి**



మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి టిజి.భరత్



పరేడ్‌లో ప్రథమ బహుమతి పొందిన విద్యా శాఖ శకటం

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు జిల్లాను అగ్రగామిగా అన్ని రంగాల్లో నిలిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్ పిలుపునిచ్చారు. గతంలో ఆగిపోయిన ఆర్‌డిఎస్, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల అనుమతులు ఇచ్చిందని అన్నారు. త్వరలోనే ప్రాజెక్టు పనులను కూడా చేపడతామని పేర్కొన్నారు. ఓర్వకల్ పారిశ్రామికవాడలో రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఇక్కడ పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా మంత్రి టిజి.భరత్. జిల్లా కలెక్టర్‌పి.రంజిత్‌బాషా, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జెసి డాక్టర్ బి.నవ్య పాల్గొన్నారు. తొలుత మంత్రి టిజి.భరత్ పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌ను రూపొందించిందన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో రూ.285 కోట్లు పెట్టుబడితో సిగాచీ ఇండస్ట్రీస్, రూ.1,286 కోట్లు పెట్టుబడితో ప్యూర్ ఎనర్జీ, రూ.1,622 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్ లిమిటెడ్ కంపెనీల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు.రూ.7,000 కోట్లు పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్, రూ.7,000 కోట్ల పెట్టుబడితో అగస్త్య సోలార్, రూ.1,000 కోట్లు పెట్టుబడితో ఈ-మొబిలిటీ బ్యాటరీ కంపెనీ, రూ.1,057.92 కోట్లు పెట్టుబడితో సెన్సేరెమ్ ఫొటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రూ.1,500 కోట్లు పెట్టుబడితో సిగాచి ఇండస్ట్రీ కంపెనీలు త్వరలో ఏర్పాటు కానున్నాయన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు నీటి సరఫరా చేసేందుకు రూ.428 కోట్లతో పైప్‌లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. 60 కి.మీ పొడవుతో దూపాడు బేతం చర్ల రైల్వేలైన్ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేసేందుకు వంద రోజుల్లో విస్తరణ పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేశామన్నారు. 12 పంపులతో 3850 క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి వీలు కలిగిందన్నారు.. జిల్లాలోని 1411 ప్రభుత్వ పాఠశాలలకు కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ. 3.10 కోట్లు, 137 స్కూల్ కాంప్లెక్స్ లకు రూ.39.32 లక్షల గ్రాంట్ మంజూరయ్యిందన్నారు. కొత్తగా 12 కెజిబివి పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో జిల్లాలో 2,73,452 మంది రైతులకు రూ.183 కోట్లు జమచేశామన్నారు. ఉపాధి హామీ నిధులతో రూ.9.41 కోట్లతో 4225 ఫారంపాండ్లు, రూ.11.69 కోట్లతో 963 గోకులం, 400 పశువులతొట్లు నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం మండల కేంద్రాల్లో కొత్తగా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. జిల్లాలో బనవాసి, గాజులదిన్నె ప్రాజెక్టు, రాంజల చెరువు, ఎర్రగుడి గ్రామం వద్ద అశోకుడి శిలాశాసనాలు, ఆదోని మండలం పెద్దతుంబళం లోని జైన దేవాలయం దగ్గర పర్యాటక అభివృద్ధి చేసేందుకు రూ.14 కోట్లతో డిపిఆర్ పంపమన్నారు. జగన్నాథ గట్టు వద్ద గ్రీన్‌కో సహకారం తోఆరెకరాల్లో క్రికెట్ స్టేడియం, క్రీడా ప్రాంగణాన్ని నిర్మిస్తున్నామన్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు, కెజిబివి, కృష్ణగిరి, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. క్యాష్ ప్రైజ్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలుకుమొదటి ప్రైజ్ కింద రూ.25 వేలు, కెజిబివి, క్రిష్ణగిరికి రెండవ ప్రైజ్ కింద రూ.20 వేలు, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి 3వ ప్రైజ్ కింద రూ.15వేలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడుకు 4వ ప్రైజ్ కింద రూ.10 వేల చెక్కును విద్యార్థులకు మంత్రి టీజీ భరత్ అందజేశారు.

**శకటాల ప్రదర్శన :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రదర్శించిన శకటాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మొదటి బహుమతి విద్యా శాఖ, రెండవ బహుమతి డిఆర్‌డిఎ, గృహ నిర్మాణం శాఖ, మూడవ బహుమతి ఉపాధి హామీ శాఖ శకటాలు కైవసం చేసుకున్నాయి. ప్రభుత్వ, పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ఉద్యోగులకు ఉత్తమ ప్రశంసా పత్రాలను మంత్రి,కలెక్టర్, ఎస్‌పిలు అందజేశారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి టిజి.భరత్, కలెక్టర్, ఎస్పీ



ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకుంటున్న డిఆర్‌ఒ, డిఇఒ, ఆర్‌డిఒ, సిఇఒ, సివిల్ సప్లయి డిఎం, డిఎంహెచ్‌ఒ, డాక్టర్ సుధాకర్‌రావు

# స్త్రీ శక్తి పథకం ప్రారంభం

**- ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కర్నూలు ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో మహిళలకు ఉచితప్రయాణం బస్సును పరిశ్రమలు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి. భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత ,జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష, కమిషనర్ టి విశ్వనాథ, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రారంభించారు. వన్ డిపో మేనేజర్ కె.సుధారాణి అధ్యక్షతన సభ నిర్వహించారు. జిల్లా ప్రధాన అధికారి శ్రీనివాసులు ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడానికి ఆర్టీసీ తీసుకున్నటువంటి విషయాలను వివరించారు. టిజి. భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా స్త్రీశక్తిపథకం ద్వారా మహిళలకు రాష్ట్రమంతటా ఐదు రకాల బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7500 బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నందుకు ప్రభుత్వంపై రూ.200 వేల కోట్లు భారం పడుతున్నా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. సూపర్ పథకాలలో భాగంగా మహిళాశక్తి పథకం నేడు ప్రారంభించామన్నారు. పాణ్యంఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలలో ప్రతి ఒక్కటి రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. కుడా చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు మహిళల కష్టాలను తీర్చేందుకు స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారని చెప్పారు. ప్రతినెల ఉచిత బస్సు ప్రయాణం వల్ల కర్నూలు జిల్లాకు రూ.62 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, టు డిపో మేనేజర్ కెఎల్ .కె.శర్మ, ఎటిఎం కమర్షియల్ దీప్తి సుజన, అసిస్టెంట్ మేనేజర్ల సుబ్రహ్మణ్యం, చలపతి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మరో స్వాతంత్ర్య పోరాటం అవసరం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్**

**ప్రజాశక్తి-కర్నూల్ కార్పొరేషన్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ ప్రజలను కోరారు. శుక్రవారం కర్నూలు పాత బస్తీ గడియారం హాస్పిటల్ ఎదురుగా ఉన్న సూర్జిత్ భవన్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్‌ఎండి షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ జెండాను సీనియర్ నాయకులు కెవిసుబ్బయ్య ఆవిష్కరించారు. డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో ఏమాత్రం భాగస్వామ్యం లేని వారు ఈరోజు దేశభక్తి పేరుతో పాలన చేస్తున్నారని అన్నారు. మనకు దేశభక్తి సర్టిఫికెట్లను అడుగుతున్నారని, దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్ల కాళ్లకు మొక్కి క్షమాభిక్ష కోరిన గాడ్సే, సావర్కర్ లాంటి వారిని ఈరోజు దేశభక్తులుగా ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లు బిజెపి వాళ్లు చూపిస్తున్నారన్నారు. గాంధీని చంపిన గాడ్సేను నిజమైన దేశభక్తుడుగా పార్లమెంట్‌లో విగ్రహం పెట్టడమేంటని ఆయన విమర్శించారు. దేశం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ముస్లింలు, హిందువులు, క్రైస్తవులు, సిక్కులు అందరు కలిసి పోరాడిన చరిత్ర ఉందన్నారు. అటువంటి వారికి ఆర్‌ఎస్‌ఎస్ బజరంగ్‌దళ్, బిజెపి వారు దేశభక్తి సర్టిఫికెట్లను కోరుతున్నారన్నారు. ఐక్యంగా ఉండి కుల మత, ప్రాంతాలు తేడా లేకుండా అన్ని మతాలను గౌరవిస్తూ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. దేశం అందమైన పూలతోటని, ఈ పూల తోటలో రకరకాల పువ్వులు వికసిస్తూ ఉంటేనే అందంగా ఉంటాయన్నారు. దేశాన్ని కూడా అందరం కలిసి మెలసి జీవించిన నాడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రజల పైన మోయలేని భారాలను వేస్తుందన్నారు. ఇంకో వైపు కుల, మత భేదాలను, ప్రాంతీయ వైశ్యమ్యాలను సృష్టించి గొడవలను పెట్టి మసీదులను, చర్చిలను కూల్చేసే స్వార్థపూరిత రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు డి.పార్వతయ్య, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు, డి అబ్దుల్ దేశాయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్



మాట్లాడుతున్న నగరమేయర్ బివై.రామయ్య

## కర్నూల్ నగరాన్ని అగ్రగామిగా నిలపాలి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

స్వాతంత్ర్య భారతదేశంలో ప్రపంచంలో భారత్‌ను ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలును అగ్రగామిగా నిలుపుకోవాలని అన్నారు. శుక్రవారం కర్నూలు నగరపాలక సంస్థ ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు నివాళ్లు అర్పించారు. కర్నూలు నగర మేయర్ బివై రామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కమిషనర్ అధ్యక్షత వహించారు. మేయర్ బివై. రామయ్య మాట్లాడుతూ 140 కోట్ల జనాభా గల మన భారతదేశంలో స్వేచ్ఛగా మనం ఈనాడు ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే అన్నారు. వారి అడుగుజాడల్లో నడవాలని చెప్పారు. వారి పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. స్వచ్ఛ కర్నూలుగా పేరు తెచ్చుకొని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కమిషనర్ పి విశ్వనాథ మాట్లాడుతూ మనమంతా విధి నిర్వహణలో పునరంకితం కావాలన్నారు. అధునాతనంగా ముందుకు వెళ్లాలని, ఐక్యంగా స్వచ్ఛభారత్ విశ్వ గురువుగా రూపొందాలని అందరూ కలిసిమెలిసి వసుధైక కుటుంబం గా, శ్రమైక జీవనంతో భారతదేశాన్ని ఉన్న స్థాయిలో ఉంచుకోవాలని కోరారు. అనంతరం నగరపాలక సంస్థలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి,వివిధ శాఖల ఉన్నతాధికారులు కార్పొరేటర్లు, పట్టణ పేదరిక నిర్మూలన విభాగం అధికారులు సిఒలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాశక్తి కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుక

**కర్నూలు కార్పొరేషన్ :** ప్రజాశక్తి కర్నూలు ఎడిషన్ కార్యాలంలో జాతీయ జెండాను జనరల్ మేనేజర్ టి.నరసింహ ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను, పోరాడిన నేతల గురించి వివరించారు. ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



లోకాయుక్త కార్యాలయంలో గౌరవ వందనం చేస్తున్న ఉపలోకాయుక్త రజనీ

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ , ప్రయివేటు కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటారు. విద్యాలయాల్లో జరిగిన వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. డిఆర్‌ఒవెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పిడి రమణారెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

**హెచ్‌ఆర్‌సిలో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయ ప్రాంగణంలో సెక్షన్ ఆఫీసర్ జి.సునీత జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు.కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

**లోకాయుక్త కార్యాలయంలో :** లోకాయుక్త కార్యాలయ ఆవరణలో ఉప లోకాయుక్త రజినీ గమహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం చేశారు. డైరెక్టర్ ఇన్వెస్టిగేషన్ వెంకటరామిరెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**డిఐజి కార్యాలయంలో:** డిఐజి కార్యాలయంలో డిఐజి కోయప్రవీణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో:** డిసిసి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు ఎగురవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలు పాత బస్టాండ్ మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానిబాష , కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, పాల్గొన్నారు

**నారాయణ పాఠశాలలో :** కర్నూలు నగరంలోని మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. ఎజిఎం అన్వర్‌బాష మువ్వన్నెల జెండా పతాకావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులు పిరమిడ్స్ దేశభక్తి గేయాలు గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరీని అలరించాయి.

**ట్రిపుల్ ఐటిడిఎంలో:** జగన్నాథ గట్టు సమీపంలో ఉన్న ట్రిపుల్ ఐటిడిఎం విద్యాసంస్థలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రిజిస్ట్రార్ రాజ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

**ప్రభుత్వ వొకేషనల్ కాలేజీలో:** కర్నూలు నగరంలోని బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్స్ పల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ కళాశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు 982 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి ఎస్. కేదార్ నాథ్ రెడ్డి తండ్రి కి సిల్వర్ మెడల్ అందజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

**ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీలో**

**కర్నూలు హాస్పిటల్ :** ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజి, మదర్ తెరిసా స్కూల్ ఆఫ్ నర్సింగ్, ఆయుష్మాన్ పారామెడికల్ కాలేజీలలో జాతీయ జెండాను కాలేజీ డైరెక్టర్ వై.చంద్రమౌళి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ వంతు కృషితో దేశ అభివద్ధికి భాగం కావాలని ప్రతి విద్యార్థి ప్రగతిలో ముఖ్యపాత్ర ఉంటుందని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కళాశాలల ప్రిన్సిపల్ జి.సలోమీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఉత్తేజపరిచాయి. అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ రంజిత్ బాష





హ్యూమన్‌రైట్స్ కమిషన్ కార్యాలయంలో



జలవనరుల శాఖ కార్యాలంలో



గుంతలు పడిన రోడ్డును చూపుతున్న నాయకులు

## రోడ్డు మరమ్మతులు పనులను చేపట్టాలి

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ఓర్వకల్లు గ్రామ పరిధిలో ప్రధాన రోడ్డు మరమ్మతుల పనులను చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఓర్వకల్లు మండల కేంద్రంలో వర్షపు నీరుతో శిథిలమైన రోడ్డును ప్రజాసంఘాల ప్రతినిధి బృందం పరిశీలన చేసింది.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, కెవిపిఎస్ మండల నాయకులు రామకృష్ణ, సిఐటియు నాయకులు ఎల్లరాజు, కేశాలు స్థానికులు పాల్గొన్నారు. బి నాగన్న మాట్లాడుతూ ప్రధాన రోడ్డు వర్షం పడినప్పుడల్లా అస్తవ్యస్తంగా మారుతుందన్నారు. ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణం చేసేందుకు తీవ్రవాసులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే రోడ్డు మరమ్మతుల పనులను , సైడ్ కాలువల నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ బందంలో ప్రజాసంఘాల నాయకులు అయ్యాస్వామి, కలందర్, అబ్దుల్లా, శీను, నాగార్జున పాల్గొన్నారు.

## మతోన్మాదుల నుండి దేశాన్ని కాపాడుదాం

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**



మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడుకుందామని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మాజీ నాయకులు ఎండి ఆనంద్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు విద్యార్థి, యువజనులను కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ కర్నూల్ జిల్లా జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర నాయకులు ఎండి ఆనంద్‌బాబు ఆవిష్కరించారు. ఆనంద్ బాబు, శ్రీనివాసులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 200 సంవత్సరాలు పోరాడి తెల్ల దొరల నుండి దేశ స్వాతంత్ర్యం కోసం అసులుబాసిన అమరుల స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తీవ్రమయ్యాయని అన్నారు. అందరికి విద్య, ఉపాధి నేటికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బిజెపి 400 సీట్లు గనక వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తాం అని మూడోసారి అధికారంలోకి వచ్చి మతం,ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. ప్రాంతాల మధ్య విభేదాలు గొడవలు సష్టించడం తద్వరా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని విమర్శించారు. మణిపూర్ ఘటన దేశాన్నీ దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.తెగల మధ్య శాంతిని నెలకొల్పాల్సింది పోయి ఇంకాస్త గొడవను పెద్ద చేసేందుకు బిజెపి యత్నిస్తుందని విమర్శించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అమర్ ,యోగి , డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నాగేష్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, గురు శేఖర్ పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్య్రం

- ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి

మహనీయుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్య్రమని ఎమ్మెల్యే బి.విరుపాక్షి తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చిప్పగిరిలో సర్పంచి దాసరి గోవిందరాజులు అధ్యక్షతన గ్రామ సచివాలయం, భోగేశ్వర దేవాలయం దగ్గర ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరయి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, మహానంది, గుక్క నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల పాల్గొన్నారు.

## దళితవాడలో మౌలిక వసతులు కరువు

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి - కౌతాళం


జెండాను ఎగురవేస్తున్న నాయకులు

దళిత వాడలో మౌలిక వసతులు కరువయ్యాయని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎరిగేరి గ్రామంలో ముళ్ల కంపలు, మోకాళ్ల లోతు నీటిలో స్వాతంత్య్ర దినోత్సవం జరుపుకున్నట్లు తెలిపారు. గ్రామంలో సుమారు 100 ఇళ్లను ఆర్‌డిటి కట్టించి దళితులకు ఇచ్చిందని చెప్పారు. సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంలో దళితుల పట్ల వివక్ష చూపించడం తగదన్నారు. అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు ఆంజనేయులు, ఎ.వీరేష్, రాజు, చిన్న, కిట్టు, అయ్యన్న, ఆనంద్, సుధాకర్, సామేలు పాల్గొన్నారు.

## 'ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి'

ప్రజాశక్తి - నందవరం


నందవరంలో బహుమతులు అందజేస్తున్న నాయకులు


ఆస్పరిలో...

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని టిడిపి యువ నాయకులు ధనుంజయ్ రెడ్డి తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన ముగతి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగదు అందించి ప్రోత్సహించారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థి ఎ.ఫజియ్‌కు రూ.5,116, రెండో స్థానం సాధించిన ఉమాకు రూ.3,116 నగదును అందించారు. టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, భార్గవ్ యాదవ్, శేఖర్, నాగరాజు, వెంకటేష్, వీరేష్, రంగన్న పాల్గొన్నారు. **ఆస్పరి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని జడ్‌పిటిసి దొరబాబు అందజేశారు. 451 మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చిన రేవంత్ రెడ్డికి రూ.5,116 వేలు, ద్వితీయ బహుమతి కల్యాణి (431) రూ.3,116 వేలు, తృతీయ బహుమతి శ్రీవాణి (423) రూ.2,116 వేలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, బిజెపి ఆలూరు ఇన్‌ఛార్జీ వెంకట రాముడు, ఎంఇఒలు రాజేంద్ర ప్రసాద్, తిరుమల రావు, ఎంపిపి సుంకర ఉమాదేవి, వైసిపి నాయకులు రామాంజనేయులు, ప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ తాయన్న, టిడిపి నాయకులు సతీష్ పాల్గొన్నారు.

## పల్లకి మహోత్సవానికి భారీగా ఏర్పాట్లు

- డిప్యూటీ కమిషనర్ వాణి

ప్రజాశక్తి - కౌతాళం


మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ వాణి

శ్రీలక్ష్మినరసింహ ఉరు కుంద ఈరన్న స్వామి పల్లకి మహోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేస్తామని డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు. శుక్రవారం దేవస్థానం కార్యాలయంలో వాణి ఆధ్వర్యంలో చివరి సోమవారం (ఈనెల 18న) జరిగే స్వామివారి పల్లకి ఉత్సవానికి ఏర్పాట్లకు సంబంధించి ఉరుకుంద గ్రామస్తులతో, దేవస్థాన వైదిక కమిటీ సభ్యులతో చర్చించారు. విద్యుద్దీపాల అలంకరణ, గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలు, భక్తులకు సౌకర్యాల పట్ల అధికారులతో సమీక్షించారు. ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, ఉప ప్రధాన అర్చకులు మహదేవ స్వామి, పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేష్, అర్చకులు నాగరాజు, ఈరన్న, గ్రామ ప్రముఖులు కొట్రేష్ గౌడ్, చిరంజీవి, నరసన్న పాల్గొన్నారు.

# కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

- ఎంపీ బస్తిపాటి నాగరాజు
- స్త్రీశక్తి ప్రారంభం

ప్రజాశక్తి- ఆలూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్ర పథకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని ఎంపి బస్తిపాటి నాగరాజు తెలిపారు. శుక్రవారం ఆలూరులో స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎంపి బస్తిపాటి నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, నాయకులు వైకుంఠం జ్యోతి, వీరభద్రగౌడ్ ప్రారంభించారు. ఎంపి నాగరాజు మెడలో టికెట్ మిషన్ వేసుకొని స్వయంగా జీరో టికెట్లను కొట్టి మహిళలకు అందించారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడారు. గత వైసిపి ఐదేళ్ల పాలన అంధకారంలో నడిచిందని, గత ముఖ్యమంత్రి కేంద్ర నుంచి వచ్చే అనేక పథకాలకు తూట్లు పొడిచారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి హయాంలో మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. టిడిపి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పాల్గొన్నారు. **మంత్రాలయం** ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఎమ్మెల్సీ బీటీ.నాయుడు, టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డిలు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. సొసైటీ చైర్మన్ ఎస్.రామకృష్ణారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జీ వాల్మీకి లక్ష్మన్, బిజెపి ఇన్‌ఛార్జీ విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి,


ఆలూరులో మాట్లాడుతున్న ఎంపి


మంత్రాలయంలో పథకాన్ని ప్రారంభిస్తున్న బీటీ


ఆదోనిలో పథకాన్ని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి

నాయకులు ముత్తురెడ్డి, కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు, ఎల్ఎల్‌సి చైర్మన్ టిప్పు సుల్తాన్, సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, సొసైటీ డైరెక్టర్లు డిసి.తిమ్మప్ప, మాలపల్లి లక్ష్మన్న, ఎంపిటిసి మేకల వెంకటేష్, టిడిపి పట్టణ ఇన్‌ఛార్జి బి.వరదరాజులు, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, నాయకులు అశోక్ రెడ్డి, ఆర్‌టిసి ఎఎంఇ రామకృష్ణ, ఎఎంఎఫ్ బాలాంజినేయులు, డిసి ఆయిల్ ఎవి.రమణ, స్టోర్ ఇన్‌ఛార్జీ ఎకె.మూర్తి, స్టోర్ ఎడిసి నాగరాజు, సిఐ రామాంజులు, హెడ్ కానిస్టేబుల్ రాముడు, రమణ, ఆంజనేయులు, మల్లికార్జున స్వామి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్ అందజేశారు.


ఎమ్మిగనూరులో మహిళలకు టిక్కెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

అనంతరం ఎమ్మిగనూరు నుంచి బనవాసి వరకు వెళ్లి అక్కడ టెక్స్‌టైల్ పార్క్ గురించి మహిళలకు వివరించారు. ఆర్‌టిసి డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు మహేష్, ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండల కన్వీనర్లు కెటి.వెంకటేష్, ఖాసీం వలీ, తిరుపతయ్య నాయుడు పాల్గొన్నారు. **ఆదోని** ఆర్‌టిసి డిపోలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సర్వీస్‌ను డిపో మేనేజర్ రఫిక్ మహ్మద్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ప్రారంభించారు. జనసేన ఇన్‌ఛార్జ్ మల్లప్ప, కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

- 1,540 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని కలుగోట్ల రోడ్డులో ఉన్న ఎంబి చర్చి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చిందని పాస్టర్ జయరాజ్, కార్యదర్శి భాస్కర్‌బాబు తెలిపారు. వైద్యశిబిరంలో అమీలియో ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, టీమ్ సిబ్బంది, ఎంబి సంఘం వైద్యుల పరీక్షలు నిర్వహించారు. 1,540 మందికి గైనిక్, గుండె, ఈఎన్‌టి, ఐ, ఆర్థోపెడిక్, డెంటల్, స్కిన్, కిడ్నీ, లివర్, చిన్నపిల్లలు, జనరల్ ఫిజీషియన్ వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 650 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఎంబి సంఘం వారు ఉచితంగా చేయిస్తామని తెలిపారు. వైద్యులు బాలాజీ, నిరంజన్, సమీర్ అహ్మద్, సుజిత, మంజుల, ప్రియాంక, హరిత, ప్రత్యూష, మహేశ, సుప్రియ పాల్గొన్నారు.


వైద్యులతో చర్చి పెద్దలు

## రోడ్డుపై వరి నాట్లు వేసి విద్యార్థుల నిరసన

**హాలహర్వి :** మండలంలోని చింతకుంట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోడ్డుపై శుక్రవారం విద్యార్థులు వరి నాట్లు వేసి నిరసన చేపట్టారు. చిన్నపాటి వర్షానికే మట్టి రోడ్డు బురదమయంగా మారడంతో విద్యార్థులు వరి నాట్లు వేశారు. విద్యార్థులు మాట్లాడుతూ... చిన్నపాటి వర్షానికే రోడ్డంతా బురదమయంగా మారి నడవడానికి కూడా వీల్లేకుండా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు బాగు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని గ్రామస్తులు విమర్శించారు. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని కోరారు.


నిరసన చేపడుతున్న విద్యార్థులు

# ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం


ప్రజాశక్తి - మంత్రాలయం

విధి నిర్వహణలో బాధ్యతతో సేవలందించిన సిఐ రామాంజులు ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కర్నూలులో పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్, కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పోలీసులకు తగిన సూచనలు చేసి, పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా బాధ్యతలు చేపట్టి మన్ననలు పొందారు. ఒకే ఏడాదిలో రెండు సార్లు ఉత్తమ సేవలకు గుర్తింపు పొంది సిఐ రామాంజులు రెండు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. **ఆదోని (రూరల్)** సిఐ సి.నల్లప్ప ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్నారు. కర్నూలు పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్, కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆదోని తాలుకా సర్కిల్ పరిధిలో ఇస్వి, తాలూకా, పెద్దతుంబలం పోలీసు స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నందుకు ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే ఆదోని డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ అధికారి డిసి.వెంకటేష్ ప్రశంసాపత్రం అందుకున్నారు. తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. డిసి.వెంకటేష్‌ను పలువురు అధికారులు, బంధువులు, స్నేహితులు అభినందించారు. **ఆస్పరి** డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఐవిఆర్ ద్వారా ప్రజలకు సేవ అందించినందుకు ప్రశంసా పత్రం అందజేశారు. మండలంలోని నగరూరు గ్రామంలో రీ సర్వే పూర్తి చేసినందుకు విలేజ్ సర్వేయర్ నాగేష్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. **హోళగుంద** ఎస్ఐ దిలీప్ కుమార్ ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు. **ఆలూరు** మండలం మొలగవల్లి లైబ్రేరియన్ విజయ్ భాస్కర్ సేవలకు ప్రతిభ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. **కోసిగి** ఎస్ఐ హనుమంత రెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎస్ఐని సిబ్బందితో పాటు మండల ప్రజలు అభినందించారు.


మంత్రాలయం : ప్రశంసా పత్రం అందుకుంటున్న సిఐ


ప్రశంసా పత్రం అందుకుంటున్న వెంకటేష్


ఆదోని : ప్రశంసా పత్రం అందుకుంటున్న సిఐ


ఆస్పరి డిటి


హోళగుంద


ఆలూరు


కోసిగి

## 'మరింత శ్రమించాలి'


ప్రజాశక్తి - ఆదోని

మున్సిపాలిటీలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిషనర్ కృష్ణ తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆదోని మున్సిపల్ కార్యాల ఆవరణలో ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం పొందిన ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. రోజువారీగా తాగునీటి సరఫరా, పార్కుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ప్రశంసాపత్రాలు అందించామని తెలిపారు. ప్రశంసా పత్రాలు పొందిన వారిలో సోమన్న, దేవేంద్ర, పీరా సాహెబ్, తిమ్మప్ప ఉన్నారు.

## జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్‌గా రహిమాన్ బాషా

ప్రజాశక్తి - నందవరం

జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్‌గా రహిమాన్ బాషా ఎన్నికయ్యారు. శుక్రవారం మసీదులో మత పెద్దలు ప్రెసిడెంట్‌గా రహమాన్ బాషాను నియమించారు. శాలువా, పూల మాలతో సన్మానించారు. మసీదు, గ్రామంలో ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మత పెద్దలు సూచించారు. నూతన కమిటీ అధ్యక్షునితో కలిసి 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మసీదులో నిర్వహించారు. టి.రియాజ్, అలీ అహ్మద్, మౌలానా, టైలర్ వలీ, సద్దాం, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.


జెండాను ఎగురవేస్తున్న ముస్లింలు





# దేశ సమగ్రతను కాపాడదాం

- ఎమ్మెల్సీ బీటీ.నాయుడు
- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని


ఎందరో త్యాగధనుల పోరాటంతో దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని, దేశ సమగ్రతను కాపాడుకోవాలని ఎమ్మెల్సీ బీటీ.నాయుడు తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం 'హర్ ఘర్ తిరంగ'ను ఎమ్మెల్సీ బీటీ ప్రాంభించారు. అంతకుముందు పట్టణంలోని శ్రీనివాస్ భవన్ సమీపంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మైదానం నుంచి ప్రభుత్వాస్పత్రి మీదుగా భీమాస్ కూడలి వరకు జాతీయ జెండాలు చేత పట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి ఎన్‌సిసి విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీకరించారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, ఫయాజ్, ఉపాధ్యాయులు సునీల్, నాగరాజ్, రమేష్ నాయుడు, అనిల్ కుమార్, సురేష్, పరిమళ, నాయకులు కునగిరి నీలకంఠ, నాగరాజ్, ఉపేంద్ర, సాయి, నాగరాజ్ ఉన్నారు. **ఎమ్మిగనూరు** మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎన్‌సిసి విద్యార్థుల గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి టిడిపి ఫ్లోర్ లీడర్ రామదాస్ గౌడ్, టిడిపి పట్టణ అధ్యక్షులు మహేష్, మండల కన్వీనర్ కెటి.వెంకటేష్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొండయ్య చౌదరి, మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్, కలీముల్లా, రామకృష్ణ పాల్గొన్నారు. **ఆదోని** సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు. తహశీల్దార్ రమేష్, డిప్యూటీ తహశీల్దార్ బాబు ఉన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి సభ వేదిక వరకు ఎన్‌సిసి విద్యార్థుల మధ్య కవాతు నిర్వహించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి, మున్సిపల్ ఇంజినీర్ సత్యనారాయణ, డిప్యూటీ ఇంజినీర్లు చలపతి, గోపీనాథ్, రామ్మూర్తి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సందీప్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, హరినాథ్, ఆర్ఐలు చంద్రమోహన్, షేక్షావలీ, శ్రీనివాసులు, కౌన్సిలర్ చిన్న ఉన్నారు. పట్టణంలోని నేషనల్ స్కూల్‌లో విద్యాసంస్థల అధినేత గోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మైదానంలో చిన్నారుల ఆసనాలు అబ్బురపరిచాయి. అలాగే పట్టణంలోని ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లో సంబరాలు జరిగాయి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లో జెండాను ఎగురవేశారు. ఆర్బిట్ ల్యాబ్ మేనేజర్ యు.సుధాకర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఒ.ఎం.కృష్ణమూర్తి హాజరై మాట్లాడారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ వినయ్, మధుసూదన్, ఆదిత్య ఉన్నారు. **మంత్రాలయం** మండలం మంచాల సొసైటీ కార్యాలయంలో మంచాల సొసైటీ ఛైర్మన్ ఎస్.రామకృష్ణారెడ్డి టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మద్రి నరసింహ, సొసైటీ డైరెక్టర్ డిసి.తిమ్మప్ప, ఎంపిటిసి మేకల వెంకటేష్, టిడిపి నాయకులు అశోక్ రెడ్డి, కమ్మరి నరసింహ, పవన్ కుమార్ రెడ్డి, కెబి.రఘు, మద్రి శివ, డేవిడ్ రాజు, ప్రధానోపాధ్యాయులు హంపయ్య, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, పీడీ రవీంద్ర, పిఇటి నరసింహ రాజు పాల్గొన్నారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి వై.గిరిజమ్మ, వైసిపి మండల ఇన్‌ఛార్జీ సివి.విశ్వనాథ్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి, పోలీసు స్టేషన్‌లో సిఐ రామానుజులు, పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపిడిఒ నూర్జహాన్, డిప్యూటీ తహశీల్దార్ గురురాజ్ రావు, ఎస్ఐ శివాంజుల్, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు. **చిప్పగిరి** పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, మండల కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత, ఎంపిడిఒ అల్లాబకాష్, ప్రభుత్వాస్పత్రిలో అఫ్రోజ్ జహాన్, గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ అధికార అబ్దుల్ రసూల్ జాతీయ జెండాను ఎగరవేశారు. వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య పాల్గొన్నారు. **ఆస్పరి**లోని రెవెన్యూ కార్యాలయం ఎదుట తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, పోలీసు స్టేషన్‌లో సిఐ గంగాధర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ఎంపిపి ఉమాదేవి, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ రఘురాం రెడ్డి, సచివాలయం ముందు సర్పంచి రాధమ్మ, వెలుగు కార్యాలయం ఎదుట ఎపిఎం జనార్ధన్, విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, విద్యా కమిటీ ఛైర్మన్ తాయన్న జాతీయ జెండాను ఎగురవేశారు. జడ్‌పిటిసి దొరబాబు, ఎంఇఒలు రాజేంద్ర ప్రసాద్, తిరుమల రావు, కెడిసిసి జిల్లా బ్యాంకు మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర, ఎపిఎం రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు విజయ లక్ష్మి, రీసర్వే డిటి భీమేష్, సీనియర్ అసిస్టెంట్ హనుమేష్, వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజినేయులు పాల్గొన్నారు. అలాగే నారాయణ ప్రైమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నరేష్ ఆచారి జాతీయ జెండాను ఎగురదేశారు. అనంతరం పాఠశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు జాతీయ జెండాతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మానవహారం చేపట్టారు. ఉపాధ్యాయులు దీప్తి, సంతోష్, నీలకంఠ, ఈశ్వర్, లావణ్య, నిజామ్, సిద్ధ రామప్ప, పద్మావతి, అశ్విని, త్రివేణి, పవిత్ర, చంద్రకళ పాల్గొన్నారు. **కౌతాళం** పోలీసు స్టేషన్‌లో సిఐ అశోక్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజినికాంత్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అమ్రేష్, ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్, పంచాయతీలో సర్పంచి పాల్ దినకరన్, ప్రతిభ హైస్కూల్‌లో కరస్పాండెంట్ దూద్ బాష, సొసైటీలో అధ్యక్షులు వెంకటపతి రాజు, ఎంఆర్‌సిలో ఎంఇఒ, ఉరుకుంద దేవస్థానం కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వాణి, గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ అధికారి మధు లీల జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబుసాబ్, సహకార సంఘం కార్యాలయం వద్ద సిఇఒ వెంకటేష్, టిడిపి నాయకులు రాజానందు పాల్గొన్నారు. **దేవనకొండ** తహశీల్దార్ కార్యాలయంలో, ఎఫ్ఆర్ హైస్కూల్‌లో తహశీల్దార్ రామాంజనేయులు, ఎంపిడిఒ కార్యాలయం ముందు ఎంపిపి లక్ష్మీదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు డాక్టర్ విజయభాస్కర్, అగ్రికల్చర్ కార్యాలయం ముందు ఎఒ ఉషారాణి, ఎంఇఒ కార్యాలయం ముందు ఎంఇఒ తిమ్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. **కోసిగి** మండలంలో అన్ని శాఖల అధికారులు వేడుకలు నిర్వహించారు. ఎంపిపి లవకుశ ఈరన్న, సర్పంచి అయ్యమ్మ పాల్గొన్నారు. **నందవరం** కెజిబివిలో విద్యా కమిటీ వైస్ ఛైర్మన్ సునీత ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాంస్కృతిక, కళానృత్యాలు, ఆటల పాటలతో విద్యార్థులు అలరించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. **హాలహర్వి** మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ మారుతి, ఏపీవో చక్రవర్తి, ఎపిఎం నాగరాజు జెండా వందనం చేశారు. **హోళగుంద** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నిజాముద్దీన్, కార్యాలయంలో ఎంపిపి నూర్జహాన్ బీ, పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ రామ్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. **ఆదోని (రూరల్)** మండలం పెద్దహరివాణం, పెద్దతుంబలం, మండిగిరి, కుప్పగల్, గణేకల్, పాండవగల్, జాలమంచి, సంతేకుడ్లూరు, మదిరె, సాదాపురం గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో, ఎస్‌జివి స్కూల్ హెచ్ఎం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల, దీక్ష జూనియర్ కళాశాలలో సిఇఒ తిరుమలరెడ్డి, సిఒఒ సుజనా రెడ్డి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి సిఇఒ తిరుమలరెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ క్రీడల గెలుపొందిన విద్యార్థులకు కళాశాల సిఇఒ తిరుమలరెడ్డి బహుమతులు అందించారు. రావూస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, దీక్ష కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటి పాల్గొన్నారు. **ఆలూరు** మోడల్ స్కూల్‌లో ఎస్ఎంసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ విశ్వేశ్వరయ్య, లక్ష్మి జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపల్ ఆర్.రాఘవరావు హాజరయ్యారు. అనంతరం చిన్నారులు దేశభక్తి గీతాలు, ఆట పాటలతో అలరించారు.


ఎమ్మిగనూరులో ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ


ఆదోనిలో 'హర్ ఘర్ తిరంగ'లో పాల్గొన్న ఎమ్మెల్సీ బీటీ


ఆదోనిలో జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్


ఆదోనిలో ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ


మంత్రాలయం : జెండాను ఎగురవేస్తున్న రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి


కోసిగిలో జెండాను ఎగురవేస్తున్న ఎంపిపి




దేవనకొండలో జెండాను ఎగురవేస్తున్న ఎంపిపి, నాయకులు


ఆస్పరిలో



పత్తికొండలో మహిళల కోసం ఆర్‌టిసి ఉచిత ప్రయాణం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## పత్తికొండలో ఉచిత బస్సు ప్రారంభం

**ప్రజాశక్తి-పత్తికొండ**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత బస్సు పథకాన్ని పత్తికొండలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం పత్తికొండ ఎమ్మెల్యే కెఇ. శ్యామ్ కుమార్, పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్ మహిళలతో కలిసి ఉచిత ఉచిత బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్, కడవల సుధాకర్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజశేఖర్, కూటమి నాయకులు రామ్మోహన్, గోవర్ధన్, వీరేష్, ఆర్టీసీ సిబ్బంది ఇవిఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో...

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు 79 వ స్వాతంత్ర దినోత్ష వము వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా జిల్లా గ్రంధాలయ సంస్థ కర్నూలు మాజీ అద్యక్షులు కెజి.గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా గ్రంధాలయసంస్థ కార్యధర్శి కె .ప్రకాష్, ముఖ్య అతిథులు గ్రంధాలయ ఉద్యోగులు అందరూ కలిసి పతాక ఆవిష్కరణ చేసారు.కార్యదర్శి , గంగాధర్ రెడ్డి మాట్లాడుతు భారత స్వాతంత్ర ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్,అల్లూరి సీతారామ రాజు, భగత్ సింగ్, బాలగంగాధర్ తిలక్, బిఫిన్ చంద్రపాల్ ,సరోజినీ నాయుడు, మహాత్మాగాంధీ, జవహర్లాల్ నెహ్రూ తదితర ఎందరో మహానుభావులు తమ ఆస్తులు, ప్రాణాలను సైతం త్యాగం తో స్వాతంత్రం సిద్ధించింది అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ వి. పెద్దక్క, అసిస్టెంట్ లైబ్రేరియన్ వి.గోవిందరెడ్డి,లైబ్రేరియన్లు ఎస్.బాష, నషీమా,రేణుక, ఈశ్వరమ్మ, ఉమ, నాగ భాస్కర్ , కార్యాలయ సిబ్బంది, సుదర్శనం, రాజు, సువార్నమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్స వేడుకలు

**ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగుర వేశారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.**

**ఆర్ అండ్ బి ఎస్ సి కార్యాలయంలో**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

ఆర్ అండ్ బి ఎస్ సి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**లేబర్ కార్యాలయంలో:** లేబర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అసిస్టెంట్ లేబర్ ఆఫ్ కమిషనర్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సహాయ కమిషనర్లు ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





**తంతి తపాలా ప్రధాన కార్యాలయంలో...**

కర్నూలు జిల్లా తంచితపాల ప్రధాన కార్యాలయంలో ఎస్ఇ జి. జనార్దన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించే నా వ్యక్తులను స్మరించుకుంటూ మోడీ ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను రక్షించుకుంటే మనం స్వేచ్ఛగా ఉండగలమని ఆకాంక్షించారు. అందుకు ప్రతి ఒక్కరూ పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం**

బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జనరల్ మేనేజర్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు రైల్వే, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, సంస్థలను తమ శక్తి వంచన లేకుండా పనిచేసే ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలని అందుకు సిబ్బంది గట్టిగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పిఎఫ్ కార్యాలయంలో...**

పిఎఫ్ కార్యాలయంలో రీజనల్ కమిషనర్ ఆర్ రవీందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది తమ ధర్మాన్ని తాము నిర్వర్తించినప్పుడే మనము అమరవీరుల జాడల్లో నడిచినట్లు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**జల వనరుల కార్యాలయంలో:** చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు),జల వనరుల శాఖ కార్యాలయం లో జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ ఎస్. కబీర్ బాషా జెండావిష్కరణ చేశారు. డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ బి.రాజేంద్రప్రసాద్ , ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు

**మార్కెట్ యార్డులో...**

**కర్నూలు కార్పొరేషన్ :** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మార్కెట్ యార్డు చైర్మన్ అజ్మత్‌బీ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశాలు. మార్కెట్ యార్డు కార్యదర్శి ఆర్. జయలక్ష్మి, డైరెక్టర్లు కార్యాలయ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**ప్రజాశక్తి -కోడుమూరు రూరల్**

ఉచిత బస్సు పథకాన్ని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా కోడుమూరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే కోడుమూరు ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా పాల్గొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలపరచడానికి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. బస్సులలో మహిళల భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సందీప్ కుమార్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించారన్నారు. ఈ పథకానికి సంవత్సరానికి రూ.2 వేల కోట్లు ఖర్చు అవుతుందని. ఈ మొత్తాన్ని ప్రభ్వుం ఎపిఎస్ఆర్‌టిసికి అందించనున్నట్లు తెలిపారు. తహశీల్దార్ నాగరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మైపర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్

## మైపర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కర్నూల్ నగరంలోని ఏ క్యాంప్‌లోని మై ఫర్ ఫార్మసీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తన సందేశాన్ని ఇచ్చారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ యొక్క డ్యూటీని సక్రమంగా చేస్తే దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందుతే దేశం దానితో పాటు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కోదాడి మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్ కుమార్, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## కళా రంగం పాఠశాల స్థాయికి చేరాలి

**మంత్రి టి జి భరత్**

**ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్**

స్మార్ట్ ఫోన్లు ఇతర సాంకేతిక రంగంలో విద్యార్థులు తలమునకలు అవుతున్న రోజులలో నాటక రంగం, సాహితీ రంగం వారిని ఆకర్షించాల్సిన అవసరం ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సభకు అధ్యక్షత వహించిన పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం కర్నూలు జిల్లాలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్ర మనకు ఆదర్శం అన్నారు. దీన్ని నాటక రూపంలో బుడ్డా వెంగళరెడ్డి తీసుకువచ్చారని, అనంతరం కళాక్షేత్రం కొనసాగిస్తుందన్నారు.. ముఖ్యఅతిథి పారిశ్రామిక మంత్రి టిజి.భరత్ మాట్లాడుతూ జిల్లా కళాకారులకు ఏ సహాయమైనా చేస్తానని అన్నారు. వారి సమస్యలను తనకు టీజీవి కళాక్షేత్రం ద్వారా తీసుకురావాలని కోరారు. ఢిల్లీలో ప్రదర్శన ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి కళాకారుల సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన నరసింహారెడ్డి వేషధారిని సత్కరించారు. నూతనంగా ఏర్పడిన టిజీవి కళాక్షేత్రం కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో దాశెట్టి శ్రీనివాసులు, కార్యదర్శి యాగంటిఈశ్వరప్ప, కెవి.రమణ, జీవి శ్రీనివాస్ రెడ్డి రాజరత్నం, మహమ్మద్ మియా తదితరులు. పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరిస్తునన్న కర్నూలు మెడికల్‌కాలేజీ ప్రిన్సిపల్ చిట్టినర్సమ్మ

**ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆసుపత్రి ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆసుపత్రిలో జాతీయ జెండాను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఎగురవేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో జాతీయ వందనం స్వీకరించి అనంతరం వైద్య అధ్యాపకులు ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలతో బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలోని అత్యాధునిత వైద్య పరికరాలు మరియు ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సైన్ బోర్డులు ఇన్‌స్టాలేషన్ చేసినట్లు తెలిపారు.ఆసుపత్రిని రాబోయే రోజుల్లో అందరి సహకారాలతో మరింత అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఆసుపత్రి లోని వైద్య అధ్యాపకులు ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలతో బహూకరించినట్లు తెలిపారు. జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుల్ రహమాన్,గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మోహన్ రెడ్డి, న్యూరో సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రామ్ బాలాజీ నాయక్, ఇతర వైద్య సిబ్బంది తదితరులను ప్రశంస పత్రాలతో సత్కరించామన్నారు. ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్, డాక్టర్ శ్రీరాములు, ఇన్చార్జి సి ఎస్ ఆర్ ఎం ఓ డా.వెంకటరమణ, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ , డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్. ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, వంగా నిర్వహించారు ముందుగా వ్యవసాయ పరపతి సంఘం దగ్గర చైర్మన్ ఇ వి రమణ ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్స్ సిబ్బంది గ్రామ సర్పంచ్ సుంకులమ్మ నీటి సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు రంగస్వామి రెడ్డి బి.శేఖర్, కొంగనపాడు టీడీపి యువ నాయకుడు వినోద్ ఇ వి ఆర్ టీమ్ ఉలిందకొండ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు , కూటమి నాయకులు గ్రామ రైతుల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు సొసైటీ అభివద్ధి గురించి రైతులకు వివరించారు గ్రామంలోని 5 మంది ఉత్తమ రైతులకు చైర్మన్ ఇ వి రమణ ఆధ్వర్యంలో సన్మానించారు తర్వాత గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామపంచాయతీ సచివాలయం 1 సచివాలయం 2, వెటర్నరీ హాస్పిటల్, జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు సత్యమ్మ సచివాలయ సిబ్బంది సెక్రటరీ స్టాఫ్ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీలు స్కూల్ కమిటీ చైర్మన్లు గ్రామ పెద్దలు ఇ వి ఆర్ టీమ్ టీడీపి గ్రామ నాయకులు యుద్ధం శ్రీనివాసులు, యుద్ధం నాగప్ప, బట్టు సుబ్బరాయుడు, కరీం, బట్టు రంగముని, చాంద్ బాషా , బోయ హనుమన్న,గొల్ల రాముడు, చిన్న రాజు , బోయ జనార్ధన్, ఎర్రంశెట్టి ప్రభాకర్ రెడ్డి, బోయ చంద్ర, షేక్ అహ్మద్, బోయ గంగన్న పింజరి మద్దయ్య, ఎస్సీ మద్దిలేటి యుద్ధం శ్రీకాంత్, బొగ్గుల శిక్షావలి, గొల్ల విక్రమ్ , సి.వి రమణ, షేక్ కలాం, చాకలి నారాయణ, గొల్ల మహేంద్ర, బట్టు అశోక్, గాజుల రాజేష్, కియా రమేష్, రామాంజి, హరి, నన్నూరు షేక్షావలి, పెయింటర్ రమేష్, మొల్ల మాసుము, జనసేన కిట్టు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు



## డిఎంహెచ్ఒ కు ప్రశంసా పత్రం

**ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్**

విధినిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.శాంతికళకు 79వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జెసి డాక్టర్ బి నవ్య చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పెరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎన్‌సి డి (అసంక్రమిత వ్యాధుల) పై జిల్లా వైద్యారోగ్య శాఖ శకటాన్ని రూపొందించి ప్రజల అవగాహన కల్పించింది.





## రష్యా , యూరప్ లో సి బెళగల్ గురుకుల పూర్వ విద్యార్థి

**కాంటీనెంట్ శిఖరాల అధిరోహణ**

**ప్రజాశక్తి సి బెళగల్**

సి బెళగల్ మండలంలోని గురుకుల పాఠశాల పూర్వపు విద్యార్థి సురేష్ రష్యాలోని కాంటినెంట్ మౌంటేన్, యూరప్ లోని డోరో మౌంటేన్ , స్ట్రాటోవోల్కనోలో అర్కిక్ మిట్టల్ శిఖరాలను 5642 అడుగుల ఎత్తులో అధిరోహించి తాజాగా దేశానికి రికార్డులు తెచ్చిపెట్టారు. గత 2016-18 లలో ఇదే గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువుతూ మన దేశంలోనున్న 18 శిఖరాలను అలవోకగా అధిరోహించారు. అదే క్రమంలోనే ప్రభుత్వ సాయంతో విదేశాలు ఆఫ్రికాలోని కిలిమంజారో, ఆస్ట్రేలియాలోని కోసియాజూగు, సౌత్ అమెరికాలోని ఆఖింగువ వంటి శిఖరాలు అధిరోహణ చేసి రికార్డు స్థాయిలో రాణించారు. ఇక్కడే తెలుగు బుక్ ఆఫ్ రికార్డులలో,ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులలో,ఏసీయన్ బుక్ ఆఫ్ రికార్డులలో పేరు లిఖించుకున్నారు. చివరగా కర్నూల్ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శిఖరాగ్ర అధిరోహణుడు సురేష్ పై దృష్టి కేంద్రీకరించారు. చదివిన సిల్వర్ జూబ్లీ కళాశాల పూర్వపు విద్యార్థుల సంఘం , డాక్టర్ నాగేంద్ర జగన్, ఏ ఎస్ కన్నా మరియు ఎస్సి ఎస్టీ ఛాంబర్ అధ్యక్షులు రాజా మహేంద్ర నాథ్ ల ద్వారా క్షేత్రస్థాయి వివరాలు సేకరించిన కలెక్టర్ రంజిత్ బాషా పి - 4 సర్వేలో భాగంగా ప్రభుత్వం నుండి 4 లక్షలు సాయం అందేలా చేశారు... రష్యా, యూరప్ దేశాలలో లలో ప్రపంచ స్థాయి రికార్డులలో రాణించారు..తాజా సమాచారం అందించిన సురేష్ దేశకీర్తిప్రతిష్టను పెంచారని తెలుసుకున్న అధికారులు, నాయకులు, విద్యార్థులు, మేధావులు , ఉపాధ్యాయులు పలువురు ఆదర్శ అధిరోహణుడని శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అభివర్ణిస్తున్నారు..



కర్నూలు ప్రభుత్వ పాలిటెక్నిక్‌కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

# సాయి సుబ్బయ్యలో సాంస్కృతిక కార్యక్రమాలు

**జాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు నగరంలో స్థానిక మాధవినగర్‌లో రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు , రెవెన్యూకాలనీలోని రవీంద్ర టాలెంట్ స్కూళ్లలో కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య ఆధ్వర్యంలో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య మాట్లాడుతూ స్వాతంత్య సాధన కోసం అసువులు బాసిన మహనీయులను, వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి పోరాట పటిమను విద్యార్థులకు తెలియజేస్తూ వారిలో దేశభక్తిని పెంపొందిస్తామన్నారు. అంతేగాక కుటుంబ వ్యవస్థను కకావికాలం చేస్తూ, పిల్లల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న మొబైల్ వినియోగం నుండి బయటపడటమే సాంకేతిక స్వాతంత్ర్యం అని విద్యార్థులకు సూచించారు. చదువులో రాణించిన విద్యార్థులకు బహుమతి ప్రదానం, చివరగా పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.**సి బెళగల్ మండలంలో ఘనంగా స్వాత్రంత్ర దినోత్సవం**

**ప్రజాశక్తి-సి బెళగల్**

సి బెళగల్ మండలంలో అన్నీ పాఠశాలలో 79 వ స్వాత్రంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కార్యాలయాలలో తహసీల్దార్ వెంకట లక్ష్మి, డిప్యూటీ ఎంపిడిఒ ,ఎఒ శ్రీనివాసులు సిబ్బంది, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పరమేష్ నాయక్, ఆసుపత్రిలో వైద్యులు మిథున్ రెడ్డి, వైద్య సిబ్బంది, లైబ్రరీలో లైబ్రేరియన్ బీవీ రమణ, సర్పంచి పాండురంగన్న, ఉప సర్పంచి ఇబ్రహీం తదితరులు పాల్గొని జాతిపితలనుద్దేశించి మాట్లాడారు. ఎందరో ప్రాణత్యాగాల ఫలితమే దేశ స్వాత్రంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని పలువురు పేర్కొన్నారు.

**కర్నూలు ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

కర్నూలు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఎపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్‌తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మిఠాయిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐలు హనుమంతయ్య , ఖాజావళి, వేణుగోపాల రాజు, రంగయ్య, ఎస్‌పిసిసి సాకేత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**కోడుమూరు:** మండల కేంద్రంలోని చిల్లబండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిల్లబండబాష ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు విద్యార్థి దశలో భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాముడు, ఉపాధ్యాయులు వెంకటేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

**ఓర్వకల్లు లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు**



**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ఓర్వకల్లు మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం పరిధిలో జాతీయ జెండాను ఎంపిపి తిప్పన్న ఎగురవేశారు. తహశీల్దార్ విద్యాసాగర్ , ఎస్ఐ సునీల్ కుమార్ వారివారి కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.

**ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎంపిడిఒ**

మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్ ఉత్తమ ప్రశంస పత్రాన్ని మంత్రి టిజి భరత్,కలెక్టర్ రంజిత్‌బాషా చేతులమీదుగా అందుకున్నారు.



## ఆర్‌ఆర్ క్రిస్టియన్ నర్సింగ్ కాలేజీలో

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

79వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు ఆర్‌ఆర్ క్రిస్టియన్ నర్సింగ్ కాలేజీ, ఎంఎస్ ఆర్ ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ కాలేజీలలో ఘనంగా నిర్వహించారు. కళాశాలలో చైర్మన్ బిఎంవిఎస్ రామరాజు జాతీయ జెండాను ఎగరవేసి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని అన్నారు. నర్సింగ్ విద్య సేవతో కూడుకున్నదని అలాంటి విద్యను చేపట్టిన విద్యార్థులు ప్రజలకు మంచి సేవ చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల కార్యదర్శి ఎం. సాలమ్మ, కాలేజీ ప్రిన్సిపల్ ఎం.ఉమామహేశ్వరి, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**ప్రజాశక్తి-పత్తికొండ..**




విద్యార్థులు బాల్య దశ నుంచే ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యామ్ కుమార్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ. శ్యామ్ కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకోవడం అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బి.శృతికి ల్యాబ్ టాప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సువర్ణ, పత్తికొండ అర్బన్ సిఐ జయన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రతినిలోకనాథ్, వెంకటపతి ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిపిఎం కార్యాలయం ముందు స్వతంత్ర వేడుకలు

**పత్తికొండ:** పత్తికొండ సిపిఎం పార్టీ ఆఫీస్ ముందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జండావిష్కరణ చేశారు. పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర యుద్ధంలో అనేక మంది ప్రాణత్యాగం చేసి స్వేచ్ఛ వాతావరణం బానిసత్వం నుండి విముక్తి కోసం అమరులైన వారందరికీ నివాళు లర్పించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు దస్తగిరి సురేంద్ర సిద్ధయ్య సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు గోపాలు ఎం.రవిచంద్ర పిఎన్ఎమ్ నాయకులు రమేష్, కాశన్న డివైఎఫ్ఐ కార్యదర్శి ఎందుకున్నా , హమాలీ వర్కర్స్, ఉరుకుందు . శ్రీనివాసులు వ్యవసా కార్మిక సంఘం శిఖామని పాల్గొన్నారు.